RNI NO:Title-Code:-TELTEL02102

# జర్నలిస్ట్ వార్త

తెలుగు దిన పత్రిక

అనుక్షణం ప్రజల పక్షం...

సంపుటి - 1 సంచిక - 225 శనివారం 24 ఆగష్టు 2024 ఎడిటర్ : బిర్రు కరుణాకర్ పేజీలు -5 వెల - 5/-

Published From Warangal : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts




4లో.

**మహిళా జర్నలిస్టు దాడిపై స్పందించిన మహిళా కమిషన్**


WANTED

రిపోర్టర్లు కావలెను

జర్నలిస్ట్ వార్త

దిన పత్రికలో పని చేయుటకు తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలోని అన్ని జిల్లా,మండల,కేంద్రాలకు రిపోర్టర్లు కావలెను

జర్నలిస్ట్ వార్త JV NEWS

ఎడిటర్: బిర్రు కరుణాకర్

Cell:9701249103


# ప్రభుత్వ ఆసుపత్రిలో సమస్యలపై పట్టింపేది..?



- మౌళిక వసతుల కల్పనపై దృష్టి పెట్టాలి
- ఎండకు ఎండుతున్నారు, వానకు తడుస్తున్నారు
- నిరుపయోగంగా అస్పటల్ ఎదుటే ఫ్రిజ్
- అందులో మాత్రం చుక్కా నీరు ఉండదు
- బాధిత వర్గాలు బయట వాటర్ బాటిల్స్ కోనాల్సిందే
- దప్పిక తీరాలంటే మరో మార్గం లేదు
- ప్రధాన సమస్యగా తయారైన త్రాగునీటి సమస్య
- దాతల సహకారం ఏమౌతుంది..?





వర్ధన్నపేట, ఆగస్టు 23,(జర్నలిస్ట్ వార్త):
వర్ధన్నపేట పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో సమస్యలపై పట్టింపేది. ఆస్పత్రి ముందే త్రాగునీటి ఫ్రిజ్ ఎదుటే ఉంటుంది. అందులో మాత్రం నీకు చుక్క ఉండదు. ఆసుపత్రికి వచ్చే బాధితులు దాహార్తిని తీర్చుకోవడానికి ఏర్పాటుచేసిన ఫ్రిజ్ ఎందుకు ఉపయోగించడం లేదు. దీంతో దప్పిక తీర్చుకోవడానికి మరో మార్గం లేకపోవడంతో ప్రెసెంట్ తరపు బంధువులంతా ఆసుపత్రి పరిసరాల్లో ఏర్పడిన దుకాణదారుల వద్ద వాటర్ బాటిల్స్ కొనుగోలు చేసి దప్పిక తీర్చుకుంటున్నారు. దూర ప్రాంతాల నుంచి వచ్చిన పేషెంట్ తరపు బంధువులకు సమస్యలు తప్పని తిప్పలుగా మారాయి. దురదృష్టవశాత్తు ఆసుపత్రి పరిసర ప్రాంతంలో వర్షం పడిందంటే ఇక అంతే సంగతులు. ఆ పరిసరాల్లో ప్రజల సౌకర్యార్థం ఎలాంటి నిర్మాణాలు చేపట్టకపోవడంతో పేషెంట్ తాలూకు బంధువులు ఎండకి ఎండుతున్నారు. వానకి తడుస్తున్నారు. ఇలాంటి పరిస్థితి అనునిత్యం పేషెంట్ తరపు బంధువులు ఎదుర్కొంటూనే ఉన్నారు. లేదని ఆరోపణలు వ్యక్తం అవుతున్నాయి. నిరుపేద మధ్యతరగతి కుటుంబాలకు చెందిన చాలామంది బాధితులు వర్ధన్నపేట ప్రభుత్వ ఆసుపత్రిని ఆశ్రయిస్తుంటారు. అలాంటప్పుడు పేషెంట్ తో పాటు పేషెంట్ తరపు బంధువుల కోసం కనీసం మౌలిక వసతులు ఏర్పాటు చేయకపోవడం దురదృష్టకరం. ఆసుపత్రి డెవలప్మెంట్ కోసం నిర్వాహకులతో పాటు ఆసుపత్రి డెవలప్మెంట్ కమిటీ సభ్యులు ఉంటారు. అయినప్పటికీ ఫలితం లేకపోతుంది. బాధిత వర్గాలకు ఆసుపత్రి ప్రాంగణంలో ఏర్పడుతున్న సమస్యల పట్ల ప్రభుత్వ ఆసుపత్రిపై పట్టింపేదని ప్రశ్నిస్తున్నారు. ఎప్పటికైనా ఆసుపత్రి ఆవరణంలో త్రాగునీటి సదుపాయం కల్పించాలి, పేషెంట్ తరపు బంధువులకు ఒక షెడ్ నిర్మాణం చేపట్టాలని, బాధిత వర్గాల వారికి నీడను కల్పిస్తూ, మౌలిక వసతుల కల్పనకు కృషి చేయాలని కోరారు.

# ఖేలో ఇండియా యూత్ గేమ్స్-2025కు మేం సిద్ధం

- తెలంగాణలో జాతీయ క్రీడకు అవకాశం
- గతంలో నిర్వహించిన అనుభవం ఉంది
- కేంద్రమంత్రి మాండవీయతో సిఎం రేవంత్



న్యూఢిల్లీ,ఆగస్టు 23,(జర్నలిస్ట్ వార్త):
ఒలింపిక్స్, ఆసియన్, కామన్వెల్త్ గేమ్స్ వంటి జాతీయ, అంతర్జాతీయ క్రీడలు తెలంగాణ రాష్ట్రంలో నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని కేంద్ర క్రీడల శాఖ మంత్రి మనుసుఖ్ మాండవీయను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోరారు. ఖేలో ఇండియా యూత్ గేమ్స్-2025కు హైదరాబాద్ ను వేదిక చేయాలని ముఖ్యమంత్రి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు కేంద్రమంత్రి మనుసుఖ్ మాండవీయాను డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, రాష్ట్ర పర్యాటక, ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావుతో కలిసి సీఎం భేటీ అయ్యారు. ఢిల్లీ పర్యటనలో ఉన్న సీఎం రేవంత్ రెడ్డి.. జాతీయ, అంతర్జాతీయ క్రీడలు నిర్వహణకు అవసరమైన మౌలిక వసతులు తెలంగాణలో ఉన్నాయని కేంద్ర మంత్రి మాండవీయకు తెలిపారు.

మిగతా 2లో.

# సహనాన్ని పరీక్షిస్తే.. చర్యకు ప్రతిచర్య

- తుంగతుర్తి ఘటనలో పోలీసుల అత్యుత్సాహం
- జర్నలిస్టులను కూడా వదలడం లేదు
- డిజిపిని కలిసి ఫిర్యాదు చేసిన కెటిఆర్ బృందం
- రుణమాఫీ చారాణ వంతు కూడా కాలేదని విమర్శ
- ముందు కాంగ్రెస్ పెద్దల ఇళ్లు కూల్చాలి..
- తరువాతే సామాన్యుల జోలికి వెళ్లాలన్న కెటిఆర్

2లో.



# పదవుల కసరత్తు కొలిక్కి!



- రెండు మూడు రోజుల్లో పీసీసీ పేరు ఖరారు
- అడ్లూరి లక్ష్మణ్, మహేశ్‌గౌడ్, బలరాంనాయక్‌లలో ఒకరికి ఛాన్స్!
- పీసీసీ అయ్యాక.. మంత్రివర్గ విస్తరణపైనా నిర్ణయం

2లో.

# శాంతివైపే మేముంటాం



- భారత్ ఎప్పుడూ తటస్థ దేశం కాదు... ప్రధాని మోదీ
- ఉక్రెయిన్ లో పర్యటిస్తున్న ప్రధాని మోదీ కీవ్ లో ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్ స్కీతో చర్చలు

ఆగస్టు 23,(జర్నలిస్ట్ వార్త):
ఉక్రెయిన్ పర్యటనలో ఉన్న భారత ప్రధాని నరేంద్ర మోదీ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. రష్యా-ఉక్రెయిన్ సంక్షోభంలో భారత్ తటస్థంగా ఉందంటూ తరచుగా వినిపిస్తున్న వాదనలను తిప్పికొట్టే ప్రయత్నం చేశారు. ఉక్రెయిన్ అధ్యక్షుడు వొలోదిమిర్ జెలెన్ స్కీ సమక్షంలో మోదీ మాట్లాడుతూ... భారత్ ఎప్పుడూ తటస్థంగా ఉండాలనుకోదని, భారత్ ఎల్లప్పుడూ శాంతి వైపే ఉంటుందని స్పష్టం చేశారు. యుద్ధానికి దూరంగా ఉండాలన్న దృఢనిశ్చయంతో తాము ఈ మార్గాన్ని ఎంచుకున్నామని ఉద్ఘాటించారు.యుద్ధానికి దూరంగా ఉండడం అంటే తటస్థ మార్గాన్ని ఎంచుకున్నట్టు కాదని, మొదటి రోజు నుంచే శాంతి స్థాపన దిశగా బలంగా నిలబడ్డామని మోదీ పేర్కొన్నారు. దౌత్య మార్గాల్లో సంప్రదింపులు, చర్చల ద్వారానే శాంతి సాకారం అవుతుందన్న వాదనకు ఇప్పటికీ కట్టుబడి ఉన్నామని, ఈ ప్రాంతంలో తిరిగి శాంతి నెలకొల్పేందుకు అవసరమైన అన్ని చర్యలకు తమ సహకారం ఉంటుందని అన్నారు. "నేను వచ్చింది బుద్ధ భగవానుడు, మహాత్మా గాంధీ నడయాడిన గడ్డ నుంచి. యుద్ధం అనే అంశానికి మా వద్ద తావు లేదు. ఇవాళ నేను ఇక్కడికి వచ్చింది కూడా శాంతి సందేశంతోనే" అని మోదీ స్పష్టం చేశారు.

# రుణమాఫీలో సమస్యల పరిష్కారం



2లో.

- క్షేత్రస్థాయిలో అధికారుల పర్యవేక్షణ
- అందుబాటులోకి మొబైల్ యాప్
- వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల వెల్లడి

# పదవుల కసరత్తు కొలిక్కి!



దిల్లీ ఆగస్టు 23,(జర్నలిస్ట్ వార్త):
పీసీసీ నూతన అధ్యక్షుడి నియామకం, రాష్ట్ర మంత్రివర్గ విస్తరణపై కసరత్తును కొలిక్కి తెచ్చేందుకు కాంగ్రెస్ అధిష్ఠానం ప్రయత్నిస్తోంది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని రాష్ట్ర నాయకత్వం శుక్రవారం దిల్లీలో పార్టీ పెద్దలతో సమాలోచనలు జరిపింది. మధ్యాహ్నం ఇక్కడి ఏఐసీసీ ప్రధాన కార్యాలయంలో పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ, పార్టీ సంస్థాగత వ్యవహారాల ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్, తెలంగాణ వ్యవహారాల ఇన్‌ఛార్జి దీపా దాస్‌మున్షీలతో సీఎం రేవంత్‌రెడ్డి, ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సుమారు గంటకుపైగా సమావేశమై చర్చించారు. ఉమ్మడి సమావేశంతోపాటు.. పార్టీ పెద్దలు నలుగురూ.. రాష్ట్ర నాయకులు ముగ్గురితో విడివిడిగా కూడా మాట్లాడి వారి అభిప్రాయాలు తెలుసుకున్నట్లు సమాచారం. విస్తృత చర్చలు జరిగినా తుది నిర్ణయానికి రాలేదని తెలిసింది. పీసీసీ అధ్యక్షుడిగా క్రియాశీలకంగా ఉండే వ్యక్తిని నియమించాలన్న అభిప్రాయానికి వచ్చినట్లు సమాచారం. అనంతరం రాత్రి మరోసారి కేసీ వేణుగోపాల్, ఖర్గేలతో ఈ ముగ్గురు నాయకులు వేర్వేరుగా భేటీ అయ్యారు. పీసీసీ అధ్యక్ష పదవి నిర్ణయాన్ని బట్టి.. మంత్రివర్గ విస్తరణలో సామాజిక కూర్పు ఆధారపడి ఉంటుందని సమాచారం. రెండు మూడు రోజుల్లో పీసీసీ అధ్యక్షుడి ఎంపిక, వెంటనే మంత్రి పదవులకు పేర్లు ఖరారు కావొచ్చని తెలుస్తోంది. జులై నెలలోనే ఈ పదవుల కసరత్తు జరిగినా.. ఆషాఢమాసం కారణంగా ఆగింది. రాష్ట్రంలో గత ఏడాది డిసెంబరు 7న కొలువుదీరిన మంత్రివర్గంలో 12 మందికే పదవులివ్వగా.. మరో ఆరుగురికి చోటు కల్పించే అవకాశం ఉంది. ఆశావహుల నుంచి ఒత్తిడి పెరుగుతున్న నేపథ్యంలో సామాజికవర్గాల మధ్య సమతౌల్యం పాటిస్తూ ఒకేసారి పీసీసీ అధ్యక్ష నియామకం, మంత్రివర్గ విస్తరణ పూర్తిచేయాలని పార్టీ అధిష్ఠానం యోచిస్తున్నట్లు తెలుస్తోంది.

### ఎస్సీ, బీసీలకే ప్రాధాన్యం

పీసీసీ అధ్యక్ష పదవికి బీసీ సామాజికవర్గం నుంచి ప్రస్తుత వర్కింగ్ ప్రెసిడెంట్ మహేశ్‌కుమార్‌గౌడ్, మాజీ ఎంపీ మధుయాష్కీ గౌడ్, ఎస్సీ సామాజికవర్గం నుంచి మాజీ ఎమ్మెల్యే సంపత్‌కుమార్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ఎస్టీల నుంచి ఎంపీ పోరిక బలరాం నాయక్‌ల పేర్లను రాష్ట్ర నాయకులు ప్రతిపాదించినట్లు తెలుస్తోంది. వీరిలో మహేశ్‌గౌడ్, లక్ష్మణ్‌కుమార్, బలరాం నాయక్‌లలో ఒకరికి మెరుగైన అవకాశాలున్నట్లు ప్రచారం జరుగుతోంది. ఆరు మంత్రి పదవుల్లో ప్రస్తుతం నాలుగు భర్తీ చేసి.. మిగిలిన రెండూ అలాగే ఉంచాలన్న ప్రాథమిక అభిప్రాయానికి వచ్చినట్లు సమాచారం. ఈ నాలుగు పదవులకు బోధన్, మంచిర్యాల, మక్తల్, ఇబ్రహీంపట్నం, ఆలేరు ఎమ్మెల్యేలు పి.సుదర్శన్‌రెడ్డి, కొక్కిరాల ప్రేమ్‌సాగర్‌రావు, వాకిటి శ్రీహరి, మల్‌రెడ్డి రంగారెడ్డి, బీర్ల అయిలయ్యల పేర్లు వినిపిస్తున్నాయి. ఎన్నికలకు ముందు పార్టీలో చేర్చుకునే సమయంలో.. చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్, మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డిలకు హామీ ఇచ్చారంటూ వారి పేర్లూ ప్రచారంలో ఉన్నాయి. విస్తరణలో ఎస్సీ, బీసీ వర్గాలకు ప్రాధాన్యం ఇవ్వొచ్చని తెలుస్తోంది. ఓబీసీల్లో బలమైన సామాజికవర్గంగా గుర్తింపు పొందిన ముదిరాజ్‌ల నుంచి వాకిటి శ్రీహరికి కచ్చితంగా చోటు లభిస్తుందని అంటున్నారు. బీసీల్లో మరో బలమైన యాదవ సామాజికవర్గానికి, ఎస్టీల నుంచి లంబాడాల్లో ఒకరికి, ఎస్సీల నుంచి మరొకరికి

# “స్పీడ్” పరిధిలోకి 19 ప్రాజెక్టులు

హైదరాబాద్, ఆగస్టు 23,(జర్నలిస్ట్ వార్త):
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పాలనలో మరో కీలక అడుగు వేసింది. రాష్ట్రంలో చేపడుతున్న వివిధ అభివృద్ధి ప్రాజెక్టులు, కార్యక్రమాలను వేగవంతం చేసేందుకు ప్రత్యేక మిషన్ చేపట్టింది. స్మార్ట్ ప్రోయాక్టివ్ ఎఫిషియంట్ అండ్ ఎఫెక్టివ్ డెలివరీ(స్పీడ్) పేరుతో కొత్త కార్యాచరణ రూపొందించింది. తెలంగాణలో ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన 19ప్రాజెక్టులు, పనులను స్పీడ్ పరిధిలోకి తెచ్చింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వీటిని స్వయంగా పర్యవేక్షిస్తారు. పనుల తీరు, పురోగతిపై సంబంధిత విభాగాల అధికారులతో నెలకోసారి సమీక్షా సమావేశం నిర్వహిస్తారు. %ఈ పనులన్నింటినీ నిర్ణీత వ్యవధిలో సమర్థవంతంగా పూర్తి చేయాలనేది స్పీడ్ ప్రధాన లక్ష్యం. రాష్ట్ర ఆర్థికాభివృద్ధికి ప్రామాణికమైన మౌలిక సదుపాయాల కల్పనలో వివిధ విభాగాల మధ్య ఉన్న అడ్డంకులు, అవరోధాలు అధిగమించేందుకు స్పీడ్ ప్రత్యేక చొరవ తీసుకోనుంది.. స్పీడ్ కింద చేర్చిన పనుల పురోగతిపై సీఎం రేవంత్ రెడ్డి నెలకోసారి సమీక్ష నిర్వహిస్తారు. దీని వల్ల ప్రాజెక్టులు ఆలస్యం కాకుండా నేరుగా ముఖ్యమంత్రి స్థాయిలో అవసరమైన నిర్ణయాలు తీసుకునేందుకు వీలుంటుంది. పట్టణాలు సహా అన్ని ప్రాంతాల్లోని అభివృద్ధి పనులపై స్పీడ్ దృష్టి కేంద్రీకరిస్తుంది. స్పీడ్ ప్రాజెక్టుల పురోగతిని పర్యవేక్షించేందుకు ఆయా విభాగాలు ప్రత్యేక విధానం అనుసరించాలని ప్రభుత్వం నిర్ణయించింది.
క్రమం తప్పకుండా పనితీరు సమీక్షించుకుని పర్యవేక్షణకు ఏర్పాట్లు చేసుకోవాల్సి ఉంటుంది.

**స్పీడ్ ప్రోగ్రామ్‌లోని 19 ప్రాజెక్టులు ఇవే..**

-మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్‌మెంట్-శాటిలైట్ టౌన్ల అభివృద్ధి -మెట్రో రైలు విస్తరణ-జీహెచ్ఎంసీ పునర్ వ్యవస్థీకరణ -రీజినల్ రింగ్ రోడ్-హైదరాబాద్ సిటీలో ఎలివేటెడ్ కారిడార్లు
-రాష్ట్రంలో కొత్త విమానాశ్రయాలు -ఢిల్లీలో తెలంగాణ భవన్ నిర్మాణం
-మహిళా శక్తి పథకం అమలు-జిల్లా సమాఖ్య భవనాల నిర్మాణం
-రెసిడెన్షియల్ స్కూల్ కాంప్లెక్స్‌లూ-అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీల సంస్థాగత అభివృద్ధి
-ఐటీఐలలో అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్లు -కొత్త ఉస్మానియా హాస్పిటల్
-15 కొత్త నర్సింగ్, 28 కొత్త పారా మెడికల్ కాలేజీలు -హెల్త్ టూరిజం ప్రమోషన్
ఎకో టూరిజం ప్రాజెక్టుల ప్రమోషన్- టెంపుల్ సర్క్యూట్స్ టూరిజం
యాంటీ డ్రగ్స్ స్ట్రాటజీ అమలు

# ఖేలో ఇండియా యూత్ గేమ్స్-2025కు మేం సిద్ధం

(మొదటి పేజీ తరువాయి)

హైదరాబాద్‌లోని స్టేడియాలు, స్పోర్ట్స్ కాంప్లెక్స్‌ల్లో అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన ఈత కొలనులు, మల్టీపర్పస్ ఇండోర్ స్టేడియాలు, సింథటిక్ అ÷-లథెటిక్ ట్రాక్స్, ఫుట్‌బాల్ గ్రౌండ్స్, స్కేటింగ్ ట్రాక్స్, వాటర్ స్పోర్ట్స్, ఇతర క్రీడలకు సంబంధించీ వసతులు ఉన్నాయని సీఎం వివరించారు. 2002లో నేషనల్ గేమ్స్, 2003లో ఆఫ్రో-ఏషియన్ గేమ్స్, 2007లో ప్రపంచ మిలటరీ గేమ్స్ హైదరాబాద్ వేదికగా జరిగిన విషయాన్ని కేంద్ర మంత్రి దృష్టికి ముఖ్యమంత్రి తీసుకెళ్లారు. తెలంగాణలో యువత క్రీడా నైపుణ్యాల వెలికితీసేందుకు స్పోర్ట్స్ యూనివర్సిటీ ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్లు కేంద్ర మంత్రి మాండవీయకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. స్పోర్ట్స్ యూనివర్సిటీల్లో క్రీడలకు సంబంధించిన అన్నీ రకాల శిక్షణ, పరిశోధనలకు ప్రాధాన్యం ఇవ్వనున్నట్లు ఆయనకు చెప్పారు. విశ్వవిద్యాలయం ఏర్పాటుకు అవసరమైన ఆర్థికసాయం అందజేయాలని మాండవీయను కోరారు. క్రీడా వసతుల అభివృద్ధి కోసం ఖేలో ఇండియా పథకం కింద విడుదల చేసే నిధుల మొత్తాన్ని తెలంగాణకు పెంచాలని విన్నవించారు. జీఎంసీ బాలయోగి స్టేడియం, షూటింగ్ రేంజ్, ఎల్బీ స్టేడియం, హకీంపేటలోని స్పోర్ట్స్ స్కూల్, సరూర్ నగర్ ఇండోర్ స్టేడియం అభివృద్ధికి సమర్పించిన డీపీఆర్‌లను ఆమోదించాలని కేంద్ర మంత్రిని సీఎం రేవంత్ రెడ్డి కోరారు.

# రుణమాఫీలో సమస్యల పరిష్కారం

## వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల వెల్లడి

హైదరాబాద్, ఆగస్టు 23,(జర్నలిస్ట్ వార్త):
రైతు రుణమాఫీ చేయడంలో క్షేత్రస్థాయిలో తలెత్తిన సమస్యలు పరిష్కరించే దిశగా చర్యలు చేపట్టినట్లు వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. సమస్యల పరిష్కారానికి ప్రత్యేకంగా రూపొందించిన మొబైల్ యాప్‌ను అందుబాటులోకి తీసుకొచ్చినట్లు తుమ్మల వెల్లడించారు. ఈ మేరకు రుణమాఫీ పథకం-2024పై అధికారులతో మంత్రి తుమ్మల సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రైతు రుణమాఫీ సమస్యలు పరిష్కరించే దిశగా చేపట్టిన చర్యలను మంత్రి తుమ్మల అధికారులను అడిగి తెలుసుకున్నారు. రూ.2లక్షలలోపు కుటుంబ నిర్ధారణ లేని 4,24,873 ఖాతాదారుల సమాచారాన్ని సేకరించేందుకు వీలుగా కొత్త యాప్ తీసుకువచ్చినట్లు మంత్రి తెలిపారు. వ్యవసాయాధి కారులు స్వయంగా రైతుల ఇళ్లకు వెళ్లిగాని లేదా రైతు వేదికలు, కార్యాలయాల్లో అందుబాటులో ఉండి వారి ఫిర్యాదులు స్వీకరించాలని మంత్రి అధికారులను ఆదేశించారు. వివరాలు తప్పుగా నమోదైన 1,44,545 ఖాతాలకు సంబంధించి ఇప్పటికే 41,322అకౌంట్లు సరి చేసినట్లు మంత్రి వెల్లడించారు. వివిధ బ్యాంకుల్లో ఉన్న ఖాతాదారుల అకౌంట్లలో ప్రభుత్వం జమ చేసే మొత్తాలను అన్నదాతలకు అందేటట్లు చర్యలు తీసుకోవాల్సిందిగా తుమ్మల ఆదేశాలు జారీ చేశారు. రెన్యువల్ అయిన ఖాతాలకు సొమ్మును తిరిగి చెల్లించేలా, మాఫీ అయిన అకౌంట్లకు సంబంధించి తిరిగి కొత్త రుణాలు మంజూరు చేసే విధంగా బ్యాంకు అధికారులు చర్యలు చేపట్టాలని మంత్రి తుమ్మల సూచించారు.

# అక్రమ నిర్మాణాలు కూలుతాయనే హైడ్రాపై బురద

### ఒక్క ఇటుక ‘ఎఫ్‌టీఎల్’లో ఉన్నా నా ఫామ్‌హౌస్ మొత్తాన్ని కూల్చేయండి

### కేటీఆర్, హరీశ్‌లకు మంత్రి పొంగులేటి సవాల్




హైదరాబాద్, ఆగస్టు 23,(జర్నలిస్ట్ వార్త):
‘హిమాయత్‌సాగర్ పూర్తి నిల్వ సామర్థ్యం పరిధిలో (ఎఫ్‌టీఎల్), బఫర్ జోన్‌లో నా ఫాంహౌస్ ఇటుక ఒక్కటి వచ్చినట్లు తేలినా మొత్తాన్ని కూల్చేయండి’ అని రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి భారాస నేతలు కేటీఆర్, హరీశ్‌రావులకు సవాల్ చేశారు. సామాన్యులకు మంచి చేయాలనే ఉద్దేశంతో ‘హైడ్రా’ ఏర్పాటు చేస్తే.. తమ అక్రమ నిర్మాణాలు, కబ్జా చేసిన స్థలాలు ఎక్కడ పోతాయోననే భయంతో బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం ఆయన గాంధీభవన్‌లో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. “మంచి ఉద్దేశంతో హైడ్రా తెచ్చాం. నీటివనరుల ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్ పరిధిలో నిర్మాణాలకు అనుమతించేది లేదు. అలాంటి అక్రమ కట్టడాలను కూల్చేస్తున్నాం. కాంగ్రెస్ నేత పల్లంరాజు కుటుంబ సభ్యులకు చెందిన కట్టడాన్ని కూడా హైడ్రా కూల్చేసింది. నా ఫాంహౌస్ ఎఫ్‌టీఎల్ పరిధిలో ఉందని కేటీఆర్, హరీశ్‌రావులు దుష్ప్రచారం చేస్తున్నారు. మిమ్మల్ని మా ఇంటికి తీసుకువెళ్లమని హైడ్రా కమిషనర్ రంగనాథ్‌ను ఇక్కడి నుంచే ఆదేశిస్తున్నా. అక్రమం అని తేలితే హైడ్రా అవసరం లేదు. మీరే కూల్చేసి రండి.

### రెవెన్యూ చట్టం రోల్ మోడల్ కావాలి

18 రాష్ట్రాల రెవెన్యూ చట్టాలను అధ్యయనం చేసి ఆర్ఓఆర్-2024 చట్టం తీసుకురాబోతున్నాం. కలెక్టరేట్లలో శుక్ర, శనివారాలు దీనిపై సదస్సులు పెట్టాం. తెలంగాణ రెవెన్యూ చట్టం దేశానికి రోల్ మోడల్ కావాలి. ఈ చట్టం పరిధిలోకి కోటీ 60 లక్షల ఎకరాలు తీసుకువస్తాం. మెగా డీఎస్సీ ద్వారా 11 వేల ఉద్యోగాలు భర్తీ చేయబోతున్నాం. త్వరలోనే జేఎన్‌జే సొసైటీకి 72 ఎకరాలు అందజేస్తాం. మీడియాకు స్వేచ్ఛ ఇచ్చాం. దాన్ని దుర్వినియోగం చేసుకోవద్దు. భారాస నిరసనలను కవర్ చేస్తున్న ఓ మహిళా జర్నలిస్టు మీద దాడి జరగడం దురదృష్టకరం. దీన్ని సీఎం రేవంత్‌రెడ్డి సీరియస్‌గా తీసుకున్నారు. ఘటనపై విచారణకు ఆదేశించాం. భవిష్యత్తులో ఇలాంటివి జరగకుండా చర్యలు తీసుకుంటాం” అని పొంగులేటి తెలిపారు.

### ప్రతి రైతుకూ రుణమాఫీ అయ్యేలా చూస్తాం

ఇప్పటివరకు 22 లక్షల మంది రైతులకు రూ.2 లక్షల లోపు రుణాలు మాఫీ చేశాం. రూ.2 లక్షలకు పైనున్న రైతులకు ఆ బకాయిలు సర్దుబాటు చేసుకోవడానికి సమయమిస్తూ.. త్వరలోనే కటాఫ్ డేట్ ప్రకటిస్తాం. ఆ తేదీలోగా పైనున్న బకాయిలు చెల్లిస్తే వెంటనే రూ.2 లక్షలు మాఫీ అవుతుంది. రుణమాఫీకి రూ.31 వేల కోట్లు అవుతుందని అంచనా వేశాం. అంతకన్నా ఎక్కువైనా భరిస్తాం. ప్రతి రైతుకు రుణమాఫీ చేయడమే లక్ష్యం. ఇప్పటివరకు ఉచిత విద్యుత్ లబ్ధిదారులు 47 లక్షల మంది, రూ.500కే గ్యాస్ లబ్ధిదారులు 42 లక్షల మంది నమోదయ్యారు. త్వరలోనే అర్హులైన ప్రతి ఒక్కరికి తెల్ల రేషన్‌కార్డుతో పాటు హెల్త్ కార్డు ఇస్తాం. నిర్మాణాలు మధ్యలో ఆగిపోయిన డబుల్ బెడ్ రూం ఇళ్లను పూర్తి చేసి బహుపేదలకు అందజేస్తాం. రూ.5 లక్షల చొప్పున వ్యయంతో ప్రతి గ్రామంలో పేదలకు ఇందిరమ్మ ఇళ్లు నిర్మిస్తాం.

# సహనాన్ని పరీక్షిస్తే.. చర్యకు ప్రతిచర్య

హైదరాబాద్, ఆగస్టు 23,(జర్నలిస్ట్ వార్త):
తమ సహనాన్ని పరీక్షిస్తే..చర్యకు ప్రతిచర్య తప్పదని బిఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ హెచ్చరించారు. రుణమాఫీపై చర్చకు రావాలని సీఎం రేవంత్‌రెడ్డికి సవాల్ విసిరితే స్పందించలేదన్నారు. రుణమాఫీపై వాస్తవాలను బయటపెడుతున్నందుకు దాడులు చేస్తారా.. అంటూ కెటిఆర్ ప్రశ్నించారు. ఇటీవల రాష్ట్రంలో చోటుచేసుకుంటున్న పరిణామాలపై కేటీఆర్‌తో పాటు పలువురు బిఆక్ఎస్ నాయకులు డీజీపీని కలిసి ఫర్యాదు చేశారు. రాష్ట్రంలో శాంతి భద్రతలు క్షీణించాయని తమ ఫిర్యాదులో పేర్కొన్నారు. గురువారం తిరుమలగిరిలో బిఆర్ఎస్ ధర్నా శిబిరంపై కాంగ్రెస్ నేతలు దాడి చేశారని డీజీపీ దృష్టికి తీసుకెళ్లారు. శిబిరాన్ని పోలీసులే తొలగించారని ఆరోపించారు. రాష్ట్రంలో బాంబుల సంస్కృతి మళ్లీ వొచ్చిందని డీజీపీకి చెప్పారు. అనంతరం కెటిఆర్ విూడియాతో మాట్లాడుతూ..కాంగ్రెస్ నేతలు చారాణా మందం రుణమాఫీ కూడా చేయలేదని విమర్శించారు. అత్యుత్సాహం ప్రదర్శిస్తున్న పోలీసులపై చర్యలు తీసుకోవాలని డీజీపీకి ఫిర్యాదు చేశామని, అధికారం ఎవరికీ శాశ్వతం కాదనే విషయాన్ని సీఎం రేవంత్‌రెడ్డి గుర్తుంచుకోవాలని, భవిష్యత్‌లో చర్యకు ప్రతిచర్య ఉంటుందని కేటీఆర్ హెచ్చరించారు. ఇక సిఎం రేవంత్ రెడ్డిపై కేటీఆర్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. సీఎం రేవంత్‌కు దమ్ముంటే.. చలో దిల్లీ కాదు.. చలో పల్లె చేపట్టాలని సవాల్ విసిరారు. ఈ మేరకు కేటీఆర్ ట్వీట్ చేశారు. రుణమాఫీ కాక లక్షలాది రైతులు రగిలిపోతుంటే.. వారివైపు కన్నెత్తి కూడా చూడకుండా హస్తిన యాత్రలా%ొ%అంటూ కేటీఆర్ ప్రశ్నించారు. ఒకటి కాదు.. రెండుకాదు.. ఎనిమిది నెలల్లో.. ఏకంగా 20 సార్లు దిల్లీ చుట్టూ చక్కర్లు కొడతారా..రిమోట్ కంట్రోల్ పాలనతో రైతులను బలి చేస్తారా..అంటూ కేటీఆర్ ధ్వజమెత్తారు. ఎన్నికల్లో అన్నీ గాలి మాటలు చెప్పారని, గద్దెనెక్కగానే గాలిమోటర్లలో ఊరేగుతున్నారని, వారి యాత్రలతో తెలంగాణ ప్రజలకు ఒరిగిన ప్రయోజనమేంటి..అంటూ కేటీఆర్ విమర్శించారు. అన్నదాతలను ఆగంచేసి.. దేశ రాజధాని చుట్టూ ప్రదక్షిణలు చేస్తే.. రైతుల తండ్లాట తీర్చేదెవరు..రుణమాఫీ పూర్తి చేసెదెవరు..అంటూ కెటిఆర్ ప్రశ్నించారు. అధిష్టానం మెప్పు కోసం పగలూ రాత్రి తపన తప్ప..అన్నం పెట్టే రైతుల తిప్పలు గురించి ఆలోచించే తీరిక లేదా..అంటూ ప్రశ్నించారు. రైతులకేమో మాయమాటలు.. దిల్లీ పెద్దలకు మాత్రం మూటలా..అంటూ తీవ్ర స్థాయిలో ఆరోపణలు గుప్పించారు. 20 సార్లు చేపట్టిన దిల్లీ యాత్రలతో తెలంగాణకు దక్కింది.. గుండుసున్నా అని, ఓవైపు డెంగీ మరణాలు.. మరోవైపు పెరుగుతున్న నేరాలు.. ఇంకోవైపు అన్నదాతల ఆందోళనలు.. గాడితప్పిన పాలనతో.. రాష్ట్రమంతా అట్టుడుకుతున్న ఈ విపత్కర పరిస్థితుల్లో.. ముఖ్యమంత్రి, మంత్రులు ఉండాల్సింది.. దిల్లీలో కాదని, తెలంగాణ గల్లీల్లో అని కెటిఆర్ అన్నారు. రాష్ట్రాన్ని గాలికొదిలేసి..అన్నదాతలను అరిగోస పెట్టి.. హైకమాండ్ ఆశీస్సుల కోసం ప్రతిక్షణం పాకులాడితే.. తెలంగాణ సమాజమే ఏదోరోజు కుర్చీ లాగేయడం తథ్యమని కేటీఆర్ హెచ్చరించారు. కెటిఆర్ వెంట ఎమ్మెల్యేలు జగదీశ్ రెడ్డి, మాగంటి గోపీనాథ్, ముఠా గోపాల్ తదితరులు ఉన్నారు. ఇదిలావుంటే తుంగతుర్తి రైతులపై, సీఎం రేవంత్ సొంతూరు కొండారెడ్డిపల్లిలో జర్నలిస్టులపై జరిగిన దాడులపై కూడా డీజీపీకి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఫిర్యాదు చేశారు. దాడులకు పాల్పడ్డ వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్ నేతలు ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. దోషులను గుర్తించి చట్టపరంగా తగిన చర్యలు తీసుకోవాలని మహిళా జర్నలిస్టులు కూడా డీజీపీని కలిసి వినతి పత్రం అందజేశారు. బాధిత జర్నలిస్టులు శుక్రవారం డీజీపీని కలిసి పరిస్థితిని వివరించారు.ఎఫ్‌టీఎల్, బఫర్‌లో ఉన్న నిర్మాణాలను మొదట కూల్చడం ప్రారంభించాలని, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, వివేక్, కేవీపీ రామచంద్రరావు, మధుయాష్కీ, గుత్తా సుఖేందర్ రెడ్డి లాంటి నేతల భవనాలను కూల్చేసి ఆ తర్వాత సామాన్యుల భవనాలను కూల్చేయాలని కేటీఆర్ సూచించారు.

# కొత్త రాయపర్తి@ నల భీములకు చిరునామా



- ఏ వంట చేయడంలోనైనా సిద్ధహస్తులే..
- రుచికి రుచి, ఆరోగ్యకరమైన వంట చేయడంలో దిట్ట
- 10 మంది మాస్టర్లు 10 వేల మంది ఫంక్షన్ చేయడం వారి ప్రత్యేకత
- మేడారం, ఐనవోలు జాతర్లలో వీరి వంటకాలే ప్రత్యేకం
- ప్రముఖ హెూటలలో కొత్త రాయపర్తి మాస్టర్లే మెన్ చెఫ్ లు



**రాయపర్తి, ఆగస్టు 23,(జర్నలిస్ట్ వార్త):**

మహాభారతంలో నల భీముడి కాలం నుండి మొదలు నేటికీ వంటకు ఉన్న ప్రాముఖ్యత కింద ఏదైనా దిగదుడుపె అని చెప్పడం అక్షర సత్యం. రుచికి రుచి, ఆరోగ్యానికి ఆరోగ్యకరమైన వంట చేయడం కొత్త రాయపర్తి వంట మాస్టర్లుకు వెన్నతో పెట్టిన విద్య చేపకు ఈత నేర్పడం, జింకకు పరుగు నేర్పడం, నెమలికి నాట్యం నేర్పడం, సింహానికి వేటాడడాన్ని నేర్పడం అంటే ఎంత ఆశ్చర్యమో, కొత్త రాయపర్తి వారికి కూడా వంట ప్రత్యేకించి నేర్పడం అంతటి ఆశ్చర్యమే ఔతుంది. గత 40 సంవత్సరాలుగా వంట చేసే వృత్తిని జీవనాధారంగా చేసుకొని రాయపర్తి వంట మాస్టర్లు ఆదర్శంగా జీవిస్తున్నారు. వరంగల్ జిల్లా రాయపర్తి మండలం( రాయపర్తి గ్రామపంచాయతీ) సమీపంలోని ఆమ్లెట్ గ్రామపంచాయతీగా ఉండే కొత్త రాయపర్తిలో సుమారుగా 200 కుటుంబాలు వారు జీవిస్తూ ఉంటారు. ఇందులో 100కు పైగా వంట మాస్టర్లు ఉన్నారు. 20 సంవత్సరాల యువకుడి నుండి మొదలు 60 సంవత్సరాల వృద్ధుల వరకు వంట మాస్టర్ గా పనిచేస్తుండడం వృత్తిగా మారింది. వీరిలో ఎవ్వరు హెూటల్ మేనేజ్మెంట్ చదువులు చదవలేదు, ప్రత్యేకంగా ఎక్కడ శిక్షణ తీసుకోలేదు. అందరూ ఏకలవ్య శిష్యులే కావడం వీరి యొక్క ప్రత్యేకత ఇదే. ఆసియా ఖండంలోనే అతిపెద్ద జాతర మేడారం, ఐనవోలు మల్లన్న జాతరలో వరంగల్ ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా జాతర్లలో దేవదాయ శాఖ సిబ్బందికి, పోలీస్ శాఖ వారికి, ఆర్టీసీ సిబ్బందికి, పారిశుద్ధ్య కార్మికులకు వంటలు చేస్తుంటారు. పదిమంది ఫంక్షన్ అయినా 10 వేల మంది ఫంక్షన్ అయినా రోజుల తరబడి, నిర్విరామంగా రుచికరమైన వంటలు చేస్తూ, ఉన్నతమైన జీవితాన్ని ఆస్వాదిస్తున్నారు. జిల్లా కేంద్రంలో ప్రముఖ పెద్ద హెూటల్లో కొత్త రాయపర్తికి చెందిన వారే మెన్ చెఫ్ లుగా పనిచేస్తున్నారు. ఈ హెూటల్లలో బస చేయడానికి వచ్చే ముఖ్యమంత్రులకు, మంత్రులకు, ఐఏఎస్, ఐపీఎస్, ఉన్నత అధికారులకు కొత్త రాయపర్తి చెందిన చెఫ్ లే వండి వడ్డిస్తుంటారు. ఇలా వారి వంట ప్రతిభను కనబరుస్తూ గ్రామానికి సైతం పేరు ప్రఖ్యాతలు తీసుకువచ్చారు. పిండి వంటలు, అల్పాహారాలు, స్వీట్లు, జ్యూసులు, వెజిటేరియన్ బిర్యానీలు, నాన్ వెజ్ బిర్యానీలు, వెజ్ - నాన్ వెజ్ కర్రీస్ చేయడమే కాకుండా, పంజాబీ, మొఘలాయి, రాజస్థాని, కేరళ, బెంగాలీ, ఆంగ్లో ఇండియన్,



చైనీస్ ఫాస్ట్ ఫుడ్, చైనీస్ వెరైటీస్ చెయ్యడంలో సిద్ధహస్తులు. సందర్భం ఏదైనా ఏ వంట కావాలన్నా రుచికరమైన ఆహారాన్ని అందించడంలోనే ఆనందం ఉందని వారు తెలుపుతున్నారు. గ్రామంలో 30 శాతం మంది శుభకార్యాలకు వండే పనిలోనే స్థిర పడ్డారంటే, ఆ వృత్తిని ఎంతగా వారు గౌరవించి, జీవనాధారంగా మలుచుకున్నారో అర్థమవుతుంది. ఇప్పుడు వారికి ఏటా దాదాపు 200 రోజుల వరకు పని ఉంటోందంటే.. వంట అంత రుచిగా తయారు చేయడమే ప్రధాన కారణమని చెప్పవచ్చు. స్వయం కృషితో వేలాది మందికి నాణ్యమైన, రుచికరమైన ఆహారాన్ని అందిస్తూ, ఆనందకరమైన సహజీవనాన్ని కొనసాగిస్తున్న వారంతా ఉన్నత శిఖరాలను అవరోధించాలని కోరుకుందాం.



## వంట వృత్తిలో ప్రశంస పత్రాలు పొందిన సీనియర్ వెంట మాస్టర్ యాకూబ్



గారె యాకుబ్ (సీనియర్ వంట మాస్టర్) గత 30 సంవత్సరాలుగా వంట వృత్తిపైనే ఆధారపడి కుటుంబాన్ని పోషించుకుంటున్నారు. పెద్ద ఫంక్షన్ హాల్ లో, రాజకీయ పార్టీల సమావేశాల్లో, మీటింగుల్లో వంటలు చేస్తూ రుచికరమైన ఆహారాన్ని అందిస్తామని యాకూబ్ చెబుతున్నారు. మేడారం, ఐనవోలు జాతరలో వంటలు చేసి, దేవదాయ శాఖ ఉన్నతాధికారులతో గుర్తించబడి ప్రశంస పత్రాలు తీసుకోవడం జరిగిందని అన్నారు. కొత్త రాయపర్తిలో ఇంటికో వంట మాస్టర్ ఉంటాడు. ప్రభుత్వ ఉద్యోగాలు దొరకలేని పరిస్థితుల్లో చదువుకున్న యువతకు వంట వృత్తి ఒక వరంగా మారింది. సాయిబాబా క్యాటరింగ్ పేరుతో నిర్విరామంగా వంట కార్యక్రమాలు చేస్తున్నామని యాకూబ్ తెలిపారు.

## వంట పనితో కుటుంబాన్ని పోషించుకుంటున్నాను

**గారె కుమారస్వామి (సీనియర్ వంట మాస్టర్)**



గత 35 సంవత్సరాలుగా వంట పని చేస్తూ, కుటుంబానికి పోషించుకుంటున్నానని తెలిపారు. ఆడపిల్లల పెళ్లిళ్లు సైతం వంట పని చేసి, వచ్చిన డబ్బులతోనే పెళ్లిళ్లు చేసినట్లు చెబుతున్నారు. ప్రస్తుతం హన్మకొండలోని ప్రముఖ కార్పొరేట్ హాస్టల్లో మెన్ చెఫ్ గా పనిచేస్తూ, తృప్తి కలిగిన జీతభత్యాన్ని తీసుకుంటున్నానని అన్నారు. గ్రామంలో ఎక్కువ శాతం వంట పని చేస్తున్న వారే ఉన్నారు. అందులో ఎక్కువ మంది మాస్టర్లుగానే స్థిరపడ్డారు.

---

## కలెక్టర్ ను కలిసిన వ్యవసాయాధికారి

**- శుభాకాంక్షలు తెలిపిన కలెక్టర్ సత్య శారదా దేవి**



**వరంగల్ బ్యూరో, ఆగస్టు 23,(జర్నలిస్ట్ వార్త):** యాదాద్రి భువనగిరి జిల్లా నుండి వరంగల్ జిల్లాకు బదిలీపై వచ్చిన జిల్లా వ్యవసాయాధికారి కే. అనురాధ శుక్రవారం వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా దేవిని కలెక్టర్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా వరంగల్ జిల్లా వ్యవసాయాధికారిగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన అధికారికి కలెక్టర్ శుభాకాంక్షలు తెలిపారు. ఇంతకు మునుపు వరంగల్ జిల్లా వ్యవసాయ అధికారిగా పనిచేసిన ఉషా దయాల్ ఆదిలాబాద్ కు బదిలీపై వెళ్లారు.

## సీజనల్ వ్యాధుల నివారణకు ఫ్రైడే డ్రైడే








రాయపర్తి, ఆగస్టు 23,(జర్నలిస్ట్ వార్త): సీజనల్ వ్యాధులను నివారించేదుకు ప్రతీ శుక్రవారం ఫ్రైడే డ్రైడే కార్యక్రమం నిర్వహించనున్నట్లు పంచాయితీ కార్యదర్శి దామరుప్పుల శాంతి రాజ్ తెలిపారు. శు క్రవార%శీ% మండలంలోని పన్యా నాయక్ తండాలో ఫ్రైడే డ్రైడే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీజనల్ వ్యాధుల పట్ల ప్రతీ ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ప్రతీ ఒక్కరూ తమ ఇంటితో పాటు పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ భూక్యా క్రాంతి, తదితరులు పాల్గొన్నారు.

# రాజకీయ మనుగడ కోసమే బీఆర్ఎస్ పార్టీ రైతు ధర్నా

## - అర్హులైన ప్రతీ ఒక్కరికి రుణమాఫీ వర్తిస్తుంది - మండల అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రెడ్డి

రాయపర్తి, ఆగస్టు 23,(జర్నలిస్ట్ వార్త):
రాజకీయ మనుగడ కోసమే టిఆర్ఎస్ పార్టీ రైతు ధర్నాలు చేస్తుందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు సమావేశంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు జాటోత్ హామ్యా నాయక్ తో పాటు ముఖ్య నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ నాయకులు రాజకీయ మనుగడ కోసమే, రైతు ధర్నాలు, చేస్తున్నారని అన్నారు. రైతు లెవ్వరు బీఆర్ఎస్ పార్టీ మాయ మాటలు విని మోసపోవద్దని చెప్పారు. మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు రైతు ధర్నా పేరుతో తన రాజకీయ ఉనికి కాపాడుకోవడం కోసం, రైతుల పట్ల కపట ప్రేమ చూపిస్తున్నారన్నారు. గత పది సంవత్సరాల బిఆర్ఎస్ పాలనలో లక్ష రుణమాఫీ కూడా పూర్తిగా చేయలేదని, తెలంగాణను రైతు ఆత్మహత్యలకు నిలయంగా మార్చిందన్నారు. రైతు రుణమాఫీ కానీ రైతులేవ్వరు అధైర్య పడవద్దని సూచించారు. అర్హులైన ప్రతీ ఒక్కరికి కాంగ్రెస్ ప్రభుత్వం రుణమాఫీ చేస్తుందన్నారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా చారిత్రాత్మకంగా, ఏకకాలంలో 2 లక్షల రుణమాఫీ చేస్తున్న ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వమన్నారు. ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు చూసి, ఓర్వలేని బీఆర్ఎస్ నాయకులకు నిద్ర పట్టడం లేదన్నారు. శాసనసభ, లోక్ సభ ఎలక్షన్ లో రైతులిచ్చిన తీర్పును బిఆర్ఎస్ పార్టీ, నాయకులు గుర్తుంచుకోవాలని హితువు పలికారు. తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ పదేళ్ల విధ్వంసం నుండి, ప్రజా ప్రభుత్వంలో తెలంగాణ రాష్ట్రం ప్రస్తుతం వికాసం వైపు పయనిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పాలకుర్తి సోమనాథ ఆలయ చెర్మన్ క్రిష్ణమాచార్యులు, ఆలయ డైరక్టర్ పెండ్లి మహేందర్ రెడ్డి, మండల ఉపాధ్యక్షులు భూక్య సమ్మయ్య, మండల కిసాన్ సెల్ అధ్యక్షులు నాగేశ్వర్ రావు, ఎస్సీసెల్ ఆధ్యక్షులు చిర్ర మల్లయ్య, బీసీసెల్ అధ్యక్షులు మచ్చ కుమారస్వామి, ఎస్సీసేల్ ఉపాధ్యక్షులు గబ్బేట బాబు, మాందాటి సుదర్శన్ రెడ్డి, మద్దెల వెంకన్న, సుతారి యాదగిరి, బండి కుమారస్వామి, ఎండీ గౌస్ ఖాన్, దేదావత్ రామ, గుగులోత్ యాకుబ్, మోయిన్, గజ్జి వెంకన్న, పీరని ప్రవీణ్, ఉబ్బని నవీన్, బక్కతట్ల శేఖర్, మచ్చ సచిన్ తదితరులు పాల్గొన్నారు.





# బాలల వికాసంలో అంగన్వాడి కేంద్రాలు కీలకంగా వ్యవహరించాలి

## - ఐసిడిఎస్ సిడిపిఓ మధురిమ

చెన్నారావుపేట, ఆగస్టు 23,(జర్నలిస్ట్ వార్త):
చెన్నారావుపేట మండల పరిధిలోని అంగన్వాడీ ఉద్యోగులు శుక్రవారం మండల కేంద్రంలో సమావేశమైనారు. ఈ సమాయశానికి ముఖ్యఅతిథిగా నర్సంపేట ప్రాజెక్ట్ (ఐసిడిఎస్) సిడిపిఓ మధురిమ హాజరయ్యారు. అనంతరం వారు మాట్లాడుతూ మండల పరిధిలోని అంగన్వాడి కేంద్రాలు సమయపాలనతో నిర్వహించాలన్నారు. పిల్లల బరువులు, కొలతలు గర్భిణీల, బాలింతలు ప్రతీ ఒక్కరికీ అంగన్వాడి నుండి పోషక విలువలతో కూడిన పాలు, గుడ్లు, బాలామృతం అందేలా చూడాలన్నారు. అంగన్వాడీలను పూర్వ ప్రాథమిక విద్య పాఠశాలలుగా తీర్చిదిద్దే విధంగా కృషి చేయాలని సూచించారు. అంగన్వాడీలలో పిల్లల సంఖ్య క్రమంగా పెరిగేలా చూడాలన్నారు. పిల్లల సంఖ్య పెంచేందుకు ప్రతీ అంగన్వాడీ టీచర్ తో పాటు ఆయాలు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో (ఏసిడిపిఓ) హేమలత, ఎంపీడీవో శ్రీవాణి, సూపర్వైజర్లు, మండలాల వారీగా అంగన్వాడీ టీచర్లు హాజరయ్యారు.



# నోట్ల పిచ్చి కుదిరింది





హైదరాబాద్, ఆగస్టు 23,(జర్నలిస్ట్ వార్త):
రద్దీ ప్రాంతాల్లో డబ్బులు వెదజల్లి న్యూసెన్స్ చేసిన యూట్యూబర్‌ను కూకట్‌పల్లి పోలీసులు శుక్రవారం అరెస్టు చేశారు. శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కూకట్‌పల్లి ఎసిపి వివరాలు వెల్లడించారు. యూట్యూబర్ కోరపాటి వంశీ మోడలింగ్, వీడియోలు తీసి సోషల్ మీడియాలో పోస్టింగ్ చేస్తుంటాడు. ఈ క్రమంలోనే వంశీ రెండు నెలల క్రితం తన స్నేహితుడితో కలిసి బైక్‌పై కూ కట్‌పల్లి నుంచి జెఎన్‌టియూ వైపు బుల్లెట్ బైక్‌పై వెళ్తూ కూకట్‌పల్లి మెట్రోస్టేషన్ వద్ద వంద రూపాయల నోట్లు వెదజల్లా డు. డబ్బులు కిందపడడంతో ఆ దారిలో వెళ్తున్న వారు వాటిని పట్టుకునేందుకు ఎగబడ్డారు. దీంతో ఆ ప్రాంతంలో ట్రాఫిక్‌కు ఇబ్బందులు ఏర్పడ్డాయి. డబ్బులు వెదజల్లిన ప్రాంతంలో ట్రా ఫిక్ జాం ఏర్పడడంతో వాహనదారులు ఇబ్బందులు పడ్డారు. దీనికి సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో గురువా రం వైరల్ కావడంతో విమర్శలు వెల్లువెత్తాయి. గతంలో కూ డా వంశీ ఇలాగే కూకట్‌పల్లి, కెపిహెచ్‌బి పోలీస్‌స్టేషన్ల పరిధి లో డబ్బులను వెదజల్లడంతో పోలీసులు కేసు నమోదు చేశా రు. బిఎన్ఎస్ 292, 125 సెక్షన్ల కింద కేసు నమోదు చేసిన కూకట్‌పల్లి పోలీసులు అరెస్టు చేశారు. రీల్స్ కోసం ప్రజలను ఇబ్బంది పెట్టొద్దని పోలీసులు హెచ్చరించారు. ఇలా చేసే వా రిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. నిందితుడిని అరెస్టు చేసి కోర్టులో హాజరుపర్చినట్లు ఎసిపి శ్రీనివాస్ తెలిపారు.

# విష జ్వరాలపై అప్రమత్తంగా ఉండాలి

## - వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద దేవి

## - బానోజీపేట పి హెచ్ సి, ఆరోగ్య శిబిరం, అర్బన్ రెసిడెన్షియల్ స్కూల్ తనిఖీ



వరంగల్ బ్యూరో, ఆగస్టు 23,(జర్నలిస్ట్ వార్త):
మలేరియా, డెంగ్యూ విష జ్వరాలు ప్రబలకుండా వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా దేవి పేర్కొన్నారు. శుక్రవారం నర్సంపేట మండలంలోని బానోజీపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ తనఖి చేశారు. ఫీవర్ సర్వే మందుల రికార్డులను పరిశీలించారు. మలేరియా డెంగ్యూ, విష జ్వరాల వివరాలు తెలుసుకున్నారు.
ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గత నాలుగు రోజులుగా జ్వరాలు ఉన్నట్లయితే తప్పనిసరిగా పరీక్షలు చేయాలన్నారు. ఇప్పటికే జిల్లాలోని అన్ని ఆరోగ్య ఉప కేంద్రాలకు జ్వరాల టెస్ట్ కిట్లను అందించామని తెలిపారు. ఆశ వర్కర్లు, ఏఎన్ఎంలు తప్పనిసరిగా క్షేత్రస్థాయిలో తిరగాలని కలెక్టర్ సూచించారు. ఒకవేళ మలేరియా, డెంగ్యూ, విష జ్వరాలతో సీరియస్ గా ఉంటే ఎంజీఎం ఆసుపత్రికి రిఫర్ చేయాలని సూచించారు. నిరంతరం అప్రమత్తంగా ఉండాలని సిబ్బందితో పాటు మందులు అందుబాటులో ఉండేలా చూసుకోవాలన్నారు.

### ఆరోగ్య శిబిరాన్ని సందర్శించిన కలెక్టర్

బానోజీపేటలో నిర్వహిస్తున్న ఆరోగ్య శిబిరాన్ని జిల్లా కలెక్టర్ సందర్శించారు. అందిస్తున్న వైద్య సేవలపై రోగులను కలెక్టర్ నేరుగా అడిగి తెలుసుకున్నారు. హెల్త్ క్యాంప్ లో రోగులకు అందిస్తున్న ఔషధాలను కలెక్టర్ పరిశీలించారు.

### మధ్యాహ్న భోజనం నాణ్యతను పరిశీలించిన కలెక్టర్

నర్సంపేటలోని అర్బన్ రెసిడెన్షియల్ స్కూల్ జిల్లా కలెక్టర్ సందర్శించి, విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనం నాణ్యతను పరిశీలించారు. విద్యార్థులతో కలిసి కలెక్టర్ భోజనం చేశారు.
విద్యార్థులకు గుణాత్మక విద్య అందించడంతో పాటు మెనూను తు.చ. తప్పకుండా పాటిస్తూ, నాణ్యమైన ఆహారాన్ని అందించాలని సూచించారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవడంతో పాటు పారిశుద్ధ్యం మెరుగుపరచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ అరుణ్ చంద్ర, రెసిడెన్షియల్ స్కూల్ ప్రత్యేక అధికారి ఇసాక్ అలీ, వైద్యాధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.









# మహిళా జర్నలిస్టు దాడిపై స్పందించిన మహిళా కమిషన్



కొండారెడ్డిపల్లె: ఆగస్టు 23,(జర్నలిస్ట్ వార్త):ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సొంతూరు కొండారెడ్డిపల్లెలో మహిళా జర్నలిస్టులపై జరిగిన దాడి ఘటన పట్ల మహిళా కమిషన్ స్పందించింది. ఈ ఘటనపై సాధ్యమైనంత త్వరగా చర్యలు తీసుకోవాలని నాగర్‌కర్నూలు ఎస్పీకి మహిళా కమిషన్ చైర్ పర్సన్ నేరెళ్ల శారద లేఖ రాశారు. నిందితులపై తీసుకున్న చర్యలను పేర్కొంటూ నివేదిక ఇవ్వాలని కూడా ఆదేశించారు. కొండారెడ్డిపల్లెలో దాడికి గురైన మహిళా జర్నలిస్టులు సరిత, విజయా రెడ్డి శుక్రవారం నేరెళ్ల శారదను కలిశారు. తమపై దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని వినతిపత్రం అందించారు. తమపై కాంగ్రెస్ వర్గీయులు దాడి చేశారంటూ ఈ జర్నలిస్టులు గురువారం స్థానిక పోలీసులకు కూడా ఫిర్యాదు చేశారు.
రుణమాఫీపై రైతుల అభిప్రాయాలు తెలుసుకోవడానికి ముఖ్యమంత్రి స్వగ్రామమైన కొండారెడ్డిపల్లికి వీరిద్దరు వెళ్లారు. కాంగ్రెస్ పార్టీకి చెందిన దాదాపు 150 మంది తమను చుట్టుముట్టి అసభ్యంగా ప్రవర్తించినట్టు ఆరోపించారు. 'ఇక్కడ మీకేం పని?' అంటూ తమపై దౌర్జన్యానికి దిగారని ఆ జర్నలిస్టులు తెలిపారు. తాము రైతుల నుంచి సేకరించిన అభిప్రాయాలకు సంబంధించిన మెమొరీ కార్డులను లాక్కున్నారని కూడా వారు ఆరోపించారు. ఈ ఘటనపై వారు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో పాటు మహిళా కమిషన్‌కు వినతిపత్రం అందించారు.

# వైద్య రంగంలోకి వరల్డ్‌బ్యాంక్!

హైదరాబాద్, ఆగస్టు 23,(జర్నలిస్ట్ వార్త):
రాష్ట్రంలో ప్రపంచబ్యాంకు అడుగులు పడుతున్నాయి. మొదట వైద్యారోగ్య రంగంలోకి ఆ సంస్థ ప్రవేశించనున్నది. వైద్యారోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ శుక్రవారం సచివాలయంలో ప్రపంచబ్యాంకు ప్రతినిధులతో సమావేశమయ్యారు.
రాష్ట్రంలో వైద్య రంగాన్ని బలోపేతం చేయడానికి నిధులు సమకూర్చాలంటూ వైద్యారోగ్యశాఖ నుంచి ప్రతిపాదనలు అందజేశారు. రాష్ట్రంలోని సూపర్ స్పెషాలిటీ దవాఖానల్లో మెరుగైన వైద్య సదుపాయాలను కల్పించడానికి, అత్యాధునిక వసరమైన నిధులను మంజూరు చేస్తామని ప్రపంచబ్యాంకు ప్రతినిధులు హామీ ఇచ్చారు. దీంతోపాటు టీవీవీపీ పరిధిలోని దవాఖానల్లో పరికరాల కొనుగోలుకు సైతం నిధులు ఇస్తామని చెప్పారు. ఆరోగ్య మహిళా క్లినిక్స్‌ను పెంచడానికి కూడా నిధులు ఇస్తామని తెలిపారు. ట్రామా సెంటర్లు, క్యాన్సర్ స్క్రీనింగ్, కిడ్నీ ఇన్‌ఫెక్షన్లను గుర్తించే ఆధునిక యంత్రాలను అందించడానికి



అవసరమైన ప్రతిపాదనలను అందించాలని మంత్రికి సూచించారు. సమావేశంలో హెల్త్ సెక్రటరీ క్రిస్టినా జడ్ చోంగ్తూ, కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ ఆర్వీ కర్ణన్, డీసీఏ డీజీ కమలాసన్‌రెడ్డి, ఆరోగ్యశ్రీ సీఈవో విశాలాక్షి, డీఎంఈ వాణి, టీవీవీపీ కమిషనర్ అజయ్ కుమార్, ప్రపంచబ్యాంకు ప్రతినిధులు జుంకో ఓనిషి, అపర్ణ సోమనాథ్, బత్తుల అమిత్ నాగరాజ్, అజయ్‌టాండన్, లక్ష్మీ శ్రీపాద్ తదితరులు పాల్గొన్నారు.
పీహెచ్‌సీల్లో కాలం చెల్లిన మందులను నిల్వ ఉంచుతున్నారని డీపీహెచ్ రవీందర్ నాయక్ పేర్కొన్నారు. ఆ మందులను పడేయకుండా, నిల్వ ఉంచినట్టు తన దృష్టికి వచ్చిందన్నారు. వెంటనే వాటిని గుర్తించి పడేయాలని తాజాగా అన్ని జిల్లాల డీఎంహెచ్‌వోలకు ఆదేశాలు జారీచేశారు. నిబంధనల ప్రకారం డిస్పోజ్ చేయాలని మెడికల్ ఆఫీసర్లు, ఫార్మసిస్టులను ఆదేశించారు. ఆకస్మిక తనిఖీలు జరుపుతామని, కాలం చెల్లిన మందులు దొరికితే దవాఖాన సిబ్బందితోపాటు డీఎంహెచ్‌వోలపై కూడా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.
రాష్ట్రంలో జూనియర్ డాక్టర్లు (జూడా) సమ్మె విరమించారు. కోల్‌కతాలోని ఆర్జీకర్ దవాఖాన ఘటన నేపథ్యంలో ఈ నెల 14 నుంచి వారు సమ్మెలో కొనసాగుతున్నారు. తాము లేవనెత్తిన డిమాండ్లకు ప్రభుత్వం సానుకూలంగా స్పందించిందని, ఈ నేపథ్యంలోనే సమ్మె విరమిస్తున్నట్టు జూడాల సంఘం అధ్యక్షుడు డాక్టర్ రాహుల్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇకనుంచి సేవలు కొనసాగిస్తామని, ప్రభుత్వం మాట నిలబెట్టుకోకపోతే మళ్లీ సమ్మెకు సిద్ధమని చెప్పారు.



## మోస్ట్ పాపులర్ నటుడిగా ప్రభాస్

### మీడియా సంస్థ ఆర్మాక్స్ వెల్లడి

ప్రస్తుతం ప్రభాస్ పేరు సోషల్ మీడియాలో వైరల్‌గా మారిన సంగతి తెలిసిందే. ఇప్పుడీ స్టార్ హీరో మరో ఘనత దక్కించుకున్నారు. ప్రముఖ మీడియా సంస్థ ఆర్మాక్స్ విడుదల చేసిన మోస్ట్ పాపులర్ హీరోల జాబితాలో మరోసారి టాప్‌లో నిలిచారు. తాజాగా ఆర్మాక్స్ జులై నెలకు సంబంధించి దేశవ్యాప్తంగా మోస్ట్ పాపులర్ స్టార్‌ల జాబితాను విడుదల చేసింది. ఇందులో ప్రభాస్ అగ్రస్థానంలో నిలిచారు. మే, జూన్ నెలల్లో టాప్ వన్‌లో ఉన్న ప్రభాస్.. జులైలోనూ అదే స్థానంలో ఉన్నారు. కల్కి విడుదల నేపథ్యంలో గత రెండు నెలలుగా ప్రభాస్ పేరు ట్రెండింగ్‌లో ఉంది. తాజాగా ఈ సినిమా ఓటీటీలోకి వచ్చిన సందర్భంగా పలు వీడియోలు ఎక్స్‌లో సందడిగా మారాయి. ఈ నేపథ్యంలో మూడోసారి కూడా ప్రభాస్ టాప్ వన్‌లోనే ఉన్నారు. ఆర్మాక్స్ జులై జాబితాలో విజయ్ రెండులో, షారుక్ ఖాన్ మూడో స్థానంలో ఉన్నారు. ప్రభాస్ -నాగ్ అశ్విన్ కాంబినేషన్‌లో వచ్చిన 'కల్కి' తాజాగా ఓటీటీ ప్రేక్షకుల ముందుకువచ్చింది. అమెజాన్ ప్రైమ్ వేదికగా ప్రసారమవుతోంది.

# ప్రభాస్‌పై అర్షద్ వార్సీ వ్యాఖ్యలు

## చర్యలు తీసుకోవాలంటూ మంచు విష్ణు లేఖ



కల్కి 2898 ఏడీ' సినిమాలో ప్రభాస్ పాత్ర గురించి తక్కువ చేస్తూ బాలీవుడ్ నటుడు అర్షద్ వార్సీ మాట్లాడిన తీరుపై ఇప్పటికే పలువురు సినీ ప్రముఖులు స్పందించి ఖండించారు. తాజాగా మూవీ ఆర్టిస్ట్స్ అసోసియేషన్ మా అధ్యక్షుడు మంచు విష్ణు ఈ విషయంలో మూవీ అండ్ టీవీ ఆర్టిస్ట్స్ అసోసియేషన్ కు లేఖ రాశారు. 'కల్కి 2898 పై తన అభిప్రాయాన్ని ఇటీవల ఓ ఇంటర్వ్యూలో అర్షద్ వార్సీ పంచుకున్నారు. అయితే ఈ క్రమంలో ఆయన ప్రభాస్ పాత్ర గురించి చేసిన వ్యాఖ్యలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. అవి టాలీవుడ్ నటుడు, అభిమానుల మనోభావాల్ని దెబ్బతీసేలా ఉన్నాయని అధ్యక్షురాలు పూనమ్ ధిల్లాన్‌కు రాసిన లేఖలో మంచు విష్ణు పేర్కొన్నారు. 'ప్రతి వ్యక్తికి వారి అభిప్రాయాలను వ్యక్తపరిచే హక్కు ఉంది. దాన్ని మేమూ గౌరవిస్తున్నాం. కానీ, అర్షద్ వ్యాఖ్యలు ప్రభాస్‌ను తక్కువ చేసేలా ఉన్నందుకు బాధపడుతున్నాం. సోషల్ మీడియా ఇలాంటి విషయాలు త్వరగా వైరల్ అవుతాయి. ఆ విషయాన్ని అందరూ గమనించాలి. మాటకు చాలా శక్తి ఉంటుంది. అది ఇద్దరి మధ్య బంధాలను బలపరచగలదు, గొడవలూ సృష్టించగలదు. అర్షద్ కామెంట్స్ నెగెటివిటీని తీసుకొచ్చేలా ఉన్నాయి. నటీనటుల మధ్య ఐక్యత, గౌరవం కోసం ఎప్పుడూ ముందుండే లసోసియేషన్ అర్షద్ వ్యాఖ్యలపై స్పందిస్తుందని నమ్ముతున్నాం. మీ మద్దతు కోసం ఎదురుచూస్తున్నాం. భవిష్యత్తులో ఇలాంటి కామెంట్స్ చేయకుండా ఆయనకు సూచనలు చేస్తారని ఆశిస్తున్నాం. ప్రాంతాలతో, భాషతో సంబంధం లేకుండా నటీనటులంతా గౌరవంగా ఉండాలని కోరుతున్నాం. మనమంతా ఒకే కుటుంబంలో భాగమని అందరూ గుర్తుంచుకోవాలి. ఈ ఐక్యతను కాపాడుకుందాం అని తన లేఖలో మంచు విష్ణు అన్నారు.

## క్లైమాక్స్ చిత్రీకరణలో పుష్ప-2

టాలీవుడ్ స్టార్ యాక్టర్ అల్లు అర్జున్ నటిస్తున్న ఫ్రాంచైజీ ప్రాజెక్ట్ పుష్ప 2 ది రూల్ సుకుమార్ దర్శకత్వం వహిస్తున్నాడు. కన్నడ భామ రష్మిక మందన్నా ఫీ మేల్ లీడ్ రోల్ పోషిస్తోంది. మలయాళ స్టార్ హీరో ఫహద్ ఫాసిల్ కీలక పాత్రలో నటిస్తున్నాడు. సినిమా అప్‌డేట్ గురించి ఎదురుచూస్తున్న అభిమానులు, మూవీ లవర్స్ కోసం ఆసక్తికర వార్త ఒకటి ఫిలింనగర్ సర్కిల్‌లో చక్కర్లు కొడుతోంది. తాజా సమాచారం ప్రకారం పుష్ప ది రూల్ క్లైమాక్స్ ను హైదరాబాద్‌లో చిత్రీకరిస్తున్నారు. అంతేకాదు మేకర్స్ స్పెషల్ సాంగ్ షూట్ చేయడానికి రెడీ అవుతుండగా.. క్లైమాక్స్ షూట్‌తో అగ్రభాగం షూట్ పూర్తి కానుందట. చివరి షెడ్యూల్‌లో స్పెషల్ సాంగ్‌ను చిత్రీకరించనున్నట్టు ఇన్‌సైడ్ టాక్. ÷–లకైమాక్స్ పూర్తయిన తర్వాత సాంగ్ షూట్‌పై నిర్ణయం తీసుకోబోతున్నారని ఇన్‌సైడ్ టాక్. మూవీని డిసెంబర్ 6న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల చేస్తున్నట్టు ఇప్పటికే మేకర్స్ ప్రకటించారు. రిలీజ్ అప్‌డేట్ పోస్టర్‌లో బన్నీ పుష్పరాజ్‌గా కత్తి పట్టుకుని ఊరమాస్ లుక్‌లో కనిపిస్తూ సినిమాపై సూపర్ బజ్ క్రియేట్ చేస్తున్నాడు. ఫస్ట్ పార్టుకు అదిరిపోయే బ్యాక్ గ్రౌండ్ స్కోర్, ఆల్బమ్ అందించిన రాక్‌స్టార్ దేవీ శ్రీ ప్రసాద్ సీక్వెల్‌కు కూడా పనిచేస్తు?ండటంతో అంచనాలు భారీగానే ఉన్నాయి. సీక్వెల్‌లో ఫహద్ ఫాసిల్, జగదీష్ ప్రతాప్ బండారి, జగపతిబాబు, ప్రకాశ్ రాజ్, సునీల్, అనసూయ భరద్వాజ్, రావు రమేశ్, ధనంజయ, షణ్ముఖ్, అజయ్, శ్రీతేజ్ ఇతర కీలక పాత్రల్లో నటిస్తున్నారు




## సినిమా షూటింగ్‌లో గాయపడిన రవితేజకు ఆపరేషన్... ఆరు వారాల విశ్రాంతి



తెలుగు సినీ నటుడు రవితేజ సినిమా షూటింగ్ సందర్భంగా గాయపడ్డాడు. ఈ గాయం తీవ్రం కావడంతో హైదరాబాద్‌లోని యశోద ఆసుపత్రిలో ఆయనకు ఆపరేషన్ జరిగింది. ఆరువారాల పాటు విశ్రాంతి తీసుకోవాలని రవితేజకు డాక్టర్లు సూచించారు. కొత్త డైరెక్టర్ భోగవరపు భాను దర్శకత్వంలో రవితేజ హీరోగా 'ఆర్టీ 75' అనే వర్కింగ్ టైటిల్‌తో ఓ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. హైదరాబాద్‌లో ఈ సినిమా యాక్షన్ సన్నివేశాలను చిత్రీకరిస్తున్నారు.


షూటింగ్ సందర్భంగా గురువారం ఆయన స్వల్పంగా గాయపడ్డారు. ఆయన కుడిచేతికి గాయమైంది. ఈ గాయాన్ని లెక్కచేయకుండా ఆయన షూటింగ్‌లో పాల్గొనడంతో అది పెద్దగా అయింది. దీంతో ఆపరేషన్ చేయవలసి వచ్చింది. రవితేజ గాయపడిన విషయం తెలిసిన అభిమానులు... త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నారు. రవితేజకు ఆపరేషన్ విజయవంతమైందని యశోద ఆసుపత్రి డాక్టర్లు వెల్లడించారు. రవితేజకు ఆరువారాల విశ్రాంతి అవసరమన్నారు.

# నవ్వులు పూయించిన మారుతీనగర్ సుబ్రమణ్యం




రావు రమేష్ కథానాయకుడిగా రూపొందిన చిత్రం 'మారుతీ నగర్ సుబ్రమణ్యం'లక్ష్మణ్ కార్య దర్శకత్వం వహించారు. క్రియేటివ్ డైరెక్టర్ సుకుమార్ భార్య తబిత సమర్పణలో పీబీఆర్ సినిమాస్, లోకమాత్రే సినిమాటిక్స్ సంస్థలపై బుజ్జి రాయుడు పెంట్యాల, మోహన్ కార్య నిర్మించారు. ట్రైలర్, టీజర్‌తో ప్రీ రిలీజ్ ఈవెంట్‌తో మంచి అంచనాలు తెచ్చుకున్న ఈ సినిమా శు క్రవారం ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఇప్పటికే అనేక ప్రాంతాలలో సినిమా షోలు స్టార్ట్ అవగా చాలామంది ఈ మూవీని చూసి తమ అభిప్రాయాలు తెలుపుతున్నారు. మధ్య తరగతి నిరుద్యోగికి అనుకోకుండా 10 లక్షలు లభిస్తే ఏం చేశాడనే కథతో రూపొందిన ఈ చిత్రం ఆద్యంతం నవ్వులు పూయించిందని, పెట్టిన డబ్బుకు సరిపోను ఎంటర్‌టైన్ మెంట్ ఇచ్చారని చాలామంది నెటిజన్లు కామెంట్లు చేస్తున్నారు. ముఖ్యంగా అల్లు అర్జున్ రెఫరెన్సులు వాడిన విధానం సినిమాకే హైలెట్‌గా ఉందని, ఒకటి రెండు సందర్భాల్లో చిరంజీవి పాటలకు రావు రమేశ్ తన డ్యాన్స్‌తో ప్రేక్షకులను థ్రిల్ చేశాడని కామెంట్లు సెడుతున్నారు. అదేవిధంగా పాటలు, బావున్నాయని, ఫస్టాప్ వరకు ఓ రీతిలో ఉన్న రావు రామేశ్ పాత్ర డబ్బులు వచ్చాక సెకండాఫ్‌లో మారిన విధానం బావుందని అంటున్నారు. సినిమాలో అక్కడక్కడ లాజిక్‌లు మిస్సయిన నవ్వులకు ఎలాంటి ఢోకాలేదని, ఈ ఏడాది బెస్ట్ కామెడీ చిత్రం ఇదేనని, చాలా రోజుల తర్వాత మంచి వినోదం ఇచ్చారని పోస్టులు పెడుతున్నారు. అతేగాక రావు రమేశ్ చేసిన డ్యాన్స్ క్లిప్పులను సోషల్ మీడియాలో షేర్ చేస్తూ తమ ఆనందాన్ని పంచుకుంటున్నారు. సినిమా అంతటినీ రావు రమేశ్ తన భుజాలపై మోస్తూ ఓ రేంజ్‌కు తీసుకెళ్లడాని, భార్యగా చేసిన ఇంద్రజ, కోడుకుగా చేసిన అంకిత్, రమ్య క్యారెక్టర్లు కూడా బాగా పండాయని చెబుతున్నారు. ముఖ్యంగా.. నా తండ్రి అల్లు అరవింద్, నా అన్నయ్య అల్లు అర్జున్ అంటూ రావు రమేశ్ కొడుకు క్యారెక్టర్ పదే పదే చెబుతూ , సినిమాలో తను ప్రేమించిన అమ్మాయిని ఊహించుకుంటూ పాడుకునే పాటల్లోనూ అల్లు అర్జున్ సూపర్ హిట్ సాంగ్స్ రీ క్రియేషన్ చేసిని విధానం చాలా హైలెట్‌గా ఉందని అంటున్నారు. ప్రతి ఒక్కరూ తప్పక చూడాల్సిందే అంటూ తమ తమ పోస్టులలో రాసుకొస్తున్నారు. వినోదంతో పాటు చక్కటి కుటుంబ విలువలతో తెరకెక్కిన ఈ 'మారుతీ నగర్ సుబ్రమణ్యం' సినిమాను మిస్ చేయవద్దని కోరుతున్నారు.

## బ్లాక్ లో మెరిసి పోతున్న చిన్నారి పెళ్లి కూతురు



హిందీ సీరియల్స్ ద్వారా బాల నటిగా ప్రేక్షకులకు పరిచయం అయిన అవికా గోర్ ప్రస్తుతం హీరోయిన్ గా సినిమాలు చేస్తూ వస్తోంది. హిందీ సీరియల్స్ ను తెలుగు లో డబ్ చేయడం ద్వారా అవికా గోర్ చాలా సంవత్సరాలుగా తెలుగు ప్రేక్షకులకు కూడా సుపరిచితురాలు. ముఖ్యంగా బాలిక వధు సీరియల్ ను చిన్నారి పెళ్లి కూతురు గా తెలుగు ప్రేక్షకుల ముందుకు తీసుకు రావడం జరిగింది. ఆ సీరియల్ ద్వారానే అవికా గోర్ తెలుగు ప్రేక్షకులకు దగ్గర అయ్యింది. ఆ క్రేజ్ కారణంగానే ఉయ్యాల జంపాల సినిమాతో తెలుగు ప్రేక్షకులకు హీరోయిన్ గా పరిచయం అయ్యింది.

మొదటి సినిమాతోనే హీరోయిన్ గా మంచి గుర్తింపు దక్కించుకోవడం ద్వారా అవికా గోర్ కి వరుసగా ఆఫర్లు వచ్చాయి. అయితే అవికా కొన్ని తప్పుడు ఎంపికల వల్ల నష్ట పోయింది. వరుసగా హిట్స్ పడుతున్న సమయంలో అనూహ్యంగా ఈమె తీసుకున్న నిర్ణయం విమర్శల పాలు అయ్యింది. ముఖ్యంగా హీరోయిన్ గా కొన్ని సినిమాలు చేయకుంటే బాగుండు అని తాను కూడా స్వయంగా అనుకుని ఉంటుంది. ఆ సినిమాల వల్ల ఆఫర్లు తగ్గి పోయాయి అనే వారు కూడా లేక పోలేదు. అందుకే ఇప్పుడు ఆచి తూచి సినిమాలను ఎంపిక చేసుకుంటుంది.కెరీర్ ఆరంభంలో కాస్త బొద్దుగా, బరువు ఎక్కువగా కనిపించిన అవికా గోర్ ఈ మధ్య కాలంలో మాత్రం చాలా సన్నగా నాజూకుగా కనిపిస్తుంది. ముఖ్యంగా ఇటీవల ఈమె కొత్త లుక్ చూసి చాలా మంది సర్‌ప్రైజ్ అవుతున్నారు. సన్నబడ్డ తర్వాత మరింత అందంగా అవికా కనిపిస్తోందని నెటిజన్స్ తో పాటు మీడియా సర్కిల్స్ లోనూ ప్రచారం జరుగుతోంది. ఆకట్టుకునే అందం తో పాటు మంచి ఫిజిక్ ఈమె సొంతం అయినప్పటికీ దక్కాల్సిన ఆఫర్లు దక్కడం లేదు, రావాల్సిన ఆఫర్లు రావడం లేదు అంటూ కొందరు ఫ్యాన్స్ కామెంట్స్ చేస్తున్నారు.తాజాగా ఇన్ స్టా లో ఈ అమ్మడు షేర్ చేసిన ఫోటోలు అందరి దృష్టిని ఆకర్షిస్తున్నాయి. బ్లాక్ డ్రెస్ లో మెరిసి పోతుంది. నెటిజన్స్ ఈ ఫోటోలకు తెగ కామెంట్స్ చేస్తున్నారు. ఈ డ్రెస్ ను డిజైన్ చేసిన డిజైనర్ కి కృతజ్ఞతలు చెబుతూ ఈ ఫోటోలతో పాటు కామెంట్ చేసింది. అవికా గోర్ ప్రస్తుతానికి ఒక తెలుగు సినిమా తో పాటు మరో రెండు ఇతర భాషల సినిమాల్లో నటిస్తోందని తెలుస్తోంది. వాటికి సంబంధించిన వివరాలు త్వరలో వెల్లడి అయ్యే అవకాశాలు ఉన్నాయి. ముందు ముందు అవికా ఇదే అందం తో మరిన్ని ఆఫర్లు దక్కించుకోవడం ఖాయం అనే అభిప్రాయం వ్యక్తం అవుతోంది.